
## అడల్ట్స్ ఓన్లీ కథ

ముచ్చర్ల రజనీశకుంతల

చలికి ఉక్కపోత మొదలైంది. ఆ గదికి నిద్ర కరువైంది. ఆ మంచానికి విశ్రాంతి దూరమయింది. ఆ పాన్పుకు బ్యూటీ మొదలైంది. ఆ తలదిండ్లు తమ అవసరం ఆమెకే తప్ప, ఆయనకు అవసరం లేవని పెదవి విరుస్తున్నాయి. అగరొత్తులు కాంక్షతో కాలిపోతున్నట్టు, సన్నజాజులు ఈర్ష్యతో పరిమళాన్ని వెదజల్లుతోన్నట్టు...నీలిబల్బు కళ్లు విప్పార్చి చూడా

# ఊ...హూ...

లని అనుకుంటున్నట్టు..అక్కడ చలికి చెలిగా వుంది. 'ఫస్ట్ నైట్‌కు 'గుడ్‌నైట్' చెప్పబోతూంది. అక్కడే 'ఊ..హూ' చిక్కుముడి..అచ్ఛాదనల్లా విడవడబోతున్నాయి. కాగల 'కార్యం' దంపతులకే ప్రత్యేకం.



★ ★ ★

''నిన్నిలా చూస్తోంటే ఏమనిపిస్తోందో తెలుసా?'' చుబుకాన్ని పైకెత్తి ఆమె మెడ కింద పెదవులాన్చి అన్నాడు.

''ఏమనిపిస్తోంది?'' శంఖంలాంటి తన మెడ మీద అతని చుంబన స్పర్శను ఆస్వాదిస్తూ అడిగింది.

''చిమ చిమ చిమ'' అన్నాడు అతను పట్టు జారినట్టు పెదవులను కిందికి జార్చుతూ శ్రీచైతన్య.

''అంటే ఏమిటి?'' 'అతనింకా పట్టు జారితేనే బావుండు' అన్నట్టు ఫీలవుతూ అడిగింది మందిర భర్తని.

''చిదంబర రహస్యం'' అన్నాడు ఆమె వక్షాన్ని తన సమస్తంగా మార్చుకునే ప్రయత్నం చేస్తూ.

''చిదంబర రహస్యం అంటే 'పక్కింటావిడ'కు మాత్రమే చెప్పేదా?'' ఆమె పెదవుల్లో అల్లరి.

అతను ఆమె బ్లౌజ్ హుక్‌ను పెదవులతో తప్పించే ప్రయత్నం చేస్తూ ''వెల్‌వెట్ బ్లౌజ్ వేసుకోకపోయావా? అందులో ఓ సౌలభ్యం వుంది'' ఆమె రియాక్షన్ చూస్తూ అన్నాడు.

''అసలేవీ వేసుకోకపోతే వుండే సౌలభ్యం గురించి మీకు తెలియదా?'' అని అడగలేదామె. మొదటి రాత్రే రొమాంటిక్ స్ట్రయిక్ ఇస్తే షాకవుతా

డనుకుంది కాబోలు.

మొదటి రాత్రి తాలూకూ అందాలు ఆ గదిని పరుచుకున్న ఫీలింగ్ కలుగుతోంది ఇద్దరికీ.. పెళ్ళి ఓ కళలా, శోభనం ఓ అద్భుతంలా వుంది.

ఆ క్షణం ఏసీ గది కూడా, ఎడారి మధ్యలో వున్న ఫీలింగ్ కలుగుతోంది. ఇద్దరూ ఆచ్ఛాదనలను బహిష్కరించారు. అనాచ్ఛాదిత దేహాల మధ్య శృంగారోద్వేగం మెరిసి, మురిసి, ఉచ్ఛ్వాస నిశ్వాసాల మధ్య తడిసి ముద్దయిపోతోంది.

★ ★ ★

''చాలామంది దంపతులు మొదటి రాత్రిని రెండు శరీరాల కలయికగా భావిస్తారు..మరికొందరు... దాంపత్య జీవితానికి శుభారంభంగా అనుకుంటారు. కానీ నేనేమనుకుంటున్నానో చెప్పనా?'' అతనామె చెవికొనను తన పెదవుల మధ్య బిగించి అన్నాడు.

ఆమె బలంగా నిశ్వసించింది. ఆ నిశ్వాసంలో ఓ ఉచ్ఛ్వాసం వచ్చి చేరి, గుండె ఉద్వేగాన్ని ప్రదర్శించింది. ఆమె హృదయోద్వేగం అతని గుండెలను తాకుతోంది. స్పృశిస్తోంది. స్పర్శిస్తోంది.

''చెప్పండి..'' అన్నట్టు అతడ్ని మరింత దగ్గరగా లాక్కొంది.

''ఈ క్షణం నుంచి ఈ రెండు శరీరాలు ఒకే ఆత్మగా మారుతున్నాయి. రెండు మనసులు ఒకే శరీరంగా అర్ధనారీశ్వర తత్వంతో ఏకమవుతున్నాయి'' అని చెప్పడానికే తొలిరేయి.

సన్నజాజులు అలిగి నలిగిపోయాయి. తలదిండు ఆమె ఎదనే దిండుగా మార్చుకున్న అతడ్ని చూసి ఈర్ష్యగా ఓ మూలవెళ్ళి పడుకుంది. చలికి ఉక్కపోత మొదలైంది. ఆ గదికి వాళ్ళు కలయిక కన్నుల పండుగే అయింది.

★ ★ ★

ఆమె పొట్ట మీద తల పెట్టి ''నిన్నొకటి అడగాలని వుంది... అడగనా?'' అన్నాడతను.

''అడక్కుండానే అన్నీ యిచ్చాను. అడిగితే ఇవ్వనా?'' అన్నట్టు చూసింది మందిర.

''మరి ఆ రోజు అడిగినా, ఎందుకు 'ఊ...' అనకుండా 'ఊ...హూ' అన్నావు.'' ఆమె నాభిని ముద్దాడుతూ అడిగాడు శ్రీచైతన్య.

ఆమె శోభనం నుంచి వెనక్కి వెళ్ళి, పెళ్ళి దగ్గరి నుంచి ఇంకా ఆ వెనక్కి వెళ్ళింది. పెళ్ళి కుదిరి, ముహూర్తం నిశ్చయమైనరోజు..ఆరోజు సాయంత్రం తను ఒంటరిగా వున్న సమయం... ఇంట్లో షరా మామూలే..ఎవ్వరూ లేరు.. అప్పుడొచ్చాడు శ్రీచైతన్య.

★ ★ ★

ఆమెకు తెలుసు. అతను తనని కలవడానికే వచ్చాడని. ఆమెకు తెలుసు..ఇంట్లో ఎవ్వరూ లేరనే అతనొచ్చాడని.. అయినా ఆమెలో భయం లేదు. అతనే అభయమూర్తిలా కనిపిస్తున్నాడు. పైగా తన జీవనస్ఫూర్తి కాబోతున్నాడు.

డాబా మీదికి తీసుకు వెళ్ళింది. వర్షాగమనానికి ముందు వచ్చే మంచి మట్టి వాసన..మబ్బులు ఉత్సాహంగా అటూ ఇటూ పరుగులు తీస్తున్నాయి...వాతావరణం ప్లజెంట్‌గా వుంది. చలికి ఆమె చీరకొంగును చుట్టూ తిప్పుకుంది. అది ఫిష్ కాట్ చీర కాబట్టి పలుచని నడుం మడత స్పష్టంగా కనిపిస్తూ, ప్రవోకేటింగ్‌గా వుంది.

''ఇది కొత్త మోడల్ చీరా?'' అడిగాడు టెంప్టింగ్‌గా చూస్తూ.

నడుము కనపడకుండా సర్దుకుంటూ ''అవును..'' అంది.

ఆమెకు అభిముఖంగా నిలబడ్డాడు. ఆమె తలలోని సన్నజాజులు చీరకు సయితం మేచ్ అయ్యాయి. టోటల్‌గా అతడ్ని వివశుడ్ని చేస్తోంది. ఆమె ఎంత సర్దుకున్నా నడుం ఒంపు కనిపించీ, కనిపించనట్టు కనిపించి కనువిందు చేస్తోంది. ఈ టైప్ చీరను కనిపెట్టినవాడ్ని మెచ్చుకోవాల్సిందే.. అనుకున్నాడు.

ఆమె కళ్ళజోడుతో మరింత అందం, హుందాతనంతో మెరిసిపోతోంది.

''నిన్ను ముద్దు పెట్టుకోనా?'' అడిగాడు ఆమె సన్నటి, ఎర్రటి పెదవుల వంక చూస్తూ.

''ఊ...హూ..'' అంది తల అడ్డంగా తిప్పి.

''పోనీ కౌగిలించుకోనా?''

మళ్ళీ ''ఊ...హూ'' అంది.

''ఎట్‌లీస్ట్ ఒక్కసారి తనివి తీరా దగ్గరకు తీసుకోనా?''

''ఊ...హూ'' కంటిన్యూ అయింది.

''అన్నింటికీ ఊ హూ...నేనా?'' అడిగాడతను.

ఆమె ''ఊ..'' అంది.

''హు..దీనికి మాత్రం 'ఊ'..మిగతా వాటికి ఊ హూ..'' అతను నిట్టూర్చి కిందికి నడిచాడు. ఆమె అతడ్ని అనుసరించింది.

★ ★ ★

''ఆరోజు ఎందుకలా 'ఊహూ...' అన్నావు. నా మీద నమ్మకం లేదా? లేక

## నామీదున్న మచ్చ పోయింది

బాలీవుడ్ హాట్ ఐటమ్ గాల్ రాఖీ సావంత్ గురించి రకరకాలుగా చెప్పుకోవడం నిత్యం వార్తల్లో చూస్తూనే వుంటాం. 'సోనీ' చానల్ వారి 'బిగ్‌బాస్'లో పార్టిసిపేట్ చేస్తున్న రాఖీ సావంత్- ఈ కార్యక్రమంలో తనకి చాన్స్ రావడం నిజంగా తన అదృష్టం అంటోందిప్పుడు. ఎందుకంటే- వ్యక్తిగతంగా తనలో ఎంతో మార్పు తెచ్చిందీ ప్రోగ్రాం. అలాగే తనమీద ఇంత కాలంగా వున్న చెడ్డపేరు తొలగిపోయి- రాఖీ కూడా ఎంతో మంచమ్మాయి అనే కొత్త ఇమేజ్‌ని ఈ కార్యక్రమం తనకి తీసుకొచ్చిందని తెగ సంబరపడుతోంది రాఖీ.




పెళ్ళవుతుందో..లేదోననే సందేహమా? పెళ్ళికి ముందు నేను నిన్ను తాకితే తప్పనే ఫీలింగా?'' అడిగాడు ఆమె మంగళసూత్రంతో ఆడుకుంటూ.

ఆమె అతడ్ని కిందికి తోసి, అతని వక్ష భాగమ్మీద తలపెట్టి చెప్పింది.

''ఏ క్షణమైతే మనం భార్యాభర్తలం అని నిర్ణయించారో, ఆ క్షణమే నేను మనసా, వాచా మీ భార్యని. మీరు అడిగిన ప్రతీసారి 'ఊ...' అని కాస్త సిగ్గూ, బిడియం అడ్డుపడి, 'హూ..' అన్నాను. అందులో మరో శ్లేష కూడా వుంది 'ఊ' అన్నా ఆలోచిస్తారెందుకు...అంటూ 'హూ' అన్న నిట్టూర్పు కూడా వుంది. అయినా మీకు నామీద అన్ని హక్కులూ వున్నాయి. ఆల్‌రైట్స్ రిజర్వుడ్..ఆడువారి మాటలకు అర్థాలే వేరులే..అన్న పాట విన్లేదా..ఔనంటే కాదనిలే..కాదంటే ఔననిలే..అన్న విషయం మీకు అప్పుడు అర్థం కాలేదా?''

''అంటే నీ 'ఊ..హూ' లో ఇంత మీనింగ్ వుందా?'' ఆమెను మరికాస్త పైకి లాగుతూ అన్నాడు.

''అవును. నిజానికి ఆ క్షణం నాకూ మీ స్పర్శను అనుభూతించాలనే వుంది. సిగ్గో..బిడియమో..ఔనంటే, కాదని మీరు అర్థం చేసుకుంటారన్న




ఆలోచనో, స్త్రీ సహజమైన బెరుకో..అలా నాచేత ఊహూ..అనిపించింది. కానీ నేనెప్పుడూ మీకు ఏ విషయంలో అయినా 'ఊ..' నే.'' వెల్లికిలా పడుకుని చేతులు చాచి అతడ్ని మరోసారి ఆహ్వానిస్తూ అంది మందిర.

★ ★ ★

మనసూ, శరీరమూ..రెండు సేదతీరే సమయంలో..ఆమె అతడి ఒడిలో సేదతీరుతోంది. ఆ క్షణం ఆమె ముంగురులు సవరిస్తూ అతను అనుకున్నాడు...

''మందిరా..ఆ రోజు నీ ఫీలింగ్స్ నీ చూపుల్లో..నీ 'ఊ..హూ' అన్న పెదవుల పలకరింపులోనే చదివాను. కానీ, ఆ క్షణం నేను అడ్వాన్స్ అయిపోతే, ఎక్కడ పెళ్ళికి ముందు మొదటిరాత్రి అనుభవించవలసిన, అనుభూతిగా మిగుల్చుకోవాల్సిన అనుభవాలు మిస్సయ్యానని..తొందరపడ్డానని..నువ్వెక్కడ ఫీలవుతావేమోనని...నేనే గ్రహించి, నిగ్రహించుకుని వెళ్ళిపోయాను. నీ నుంచి పూర్తి అంగీకారం వున్నా..ఆ అంగీకారం వెనుక వున్న ప్రేమను, నా మీద వున్న నమ్మకాన్ని, యిష్టాన్నీ..అలాగే మొదటి రాత్రి వరకూ కాపాడుకుని; ఆ తర్వాత వాటిని జీవితకాలం భద్రపర్చుకోవాలనే...''

★ ★ ★

''ఏవండీ..తెల్లారింది..మీరు వదిలేస్తే నేను లేస్తాను'' అంది తనని చేతులతో, చేతలతో దిగ్బంధ పరిచిన మొగుడ్ని.

''ఊ....హూ..'' అంటూ ఆమెను అలాగే మరింత దగ్గరకు లాక్కున్నాడు.

☆

0861-2316778
24 గంటలు హాట్‌లైన్
098400 69000



చింతించకండి
ధైర్యంతో వుందాం

HIV/ఎయిడ్స్‌ను ధృఢపరిచే ప్రపంచస్థాయి రెట్టింపు పరీక్ష

15 ఏళ్ళ అనుభవం.

చెన్నైలో చికిత్సపొందినవారి సంఖ్య 10,000 పైబడి.

కన్సెషన్ సిస్టమ్‌లో HIV/ఎయిడ్స్‌కు నవీన చికిత్స (ART)

ఒక గంటలోపే పరిశోధనల నిర్ధారణ

Y.R.G.CARE

వై ఆర్ జి కేర్ ఎయిడ్స్ పరిశోధన మరియు విద్యాకేంద్రం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వై ఆర్ జి కేర్ కమ్యూనిటి క్లినిక్

రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కి దగ్గర, రెడ్‌క్రాస్ రోడ్, నెల్లూరు - 534 003.

వి హెచ్ ఎస్ వైద్య నిలయం కేంపస్, తరమణి,చెన్నై - 600 113. ఫోన్: 044: 2254 2929